RNI-TELTEL/2017/72695

5 జనవరి 2023

శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :306


ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# కాంగ్రెస్ ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్(శుభ తెలంగాణ): కాంగ్రెస్ ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సర్పంచుల సమస్యలపై కాంగ్రెస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆ పార్టీ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ధర్నాకు అనుమతినిచ్చింది. ధర్నాలో 300 మందికి మించి ఉండకూడదని తెలిపింది. ధర్నాలో ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. మళ్ళీ సభ ఎప్పుడు నిర్వహిస్తున్నారో పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించింది. సర్పంచుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సోమవారం ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు పిలుపునివ్వగా..పోలీసులు

-మిగతా2లో

# పాత ఓఎస్‌లకు అప్‌డేట్లు బంద్




హైదరాబాద్(శుభ తెలంగాణ): పాత విండోస్ ఓఎస్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌కు సపోర్టు ను నిలిపివే యనున్నట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. విండోస్ 7, విండోస్ 8.1 వెర్షన్లను వాడుతున్న యూజర్లు వెంటనే అప్‌గ్రేడ్ చేసుకోవాలని సూచించింది. ఈ నెల 10 తర్వాత తాము విడుదల చేసిన సెక్యూరిటీ అప్‌డేట్స్ ఈ వెర్షన్లకు అప్‌డేట్ కావని పేర్కొన్నది. అలాగే వచ్చే నెల 7 నుంచి మైక్రోసాఫ్ట్ ఎడ్జ్ 109 బ్రౌజర్, గూగుల్ క్రోమ్ కూడా ఈ ఓఎస్‌లలో పనిచేయవని స్పష్టంచేసింది.

# టీ కాంగ్రెస్ చిన్‌చార్జ్ పదవికి మాణికం ఠాగూర్ రాజీనామా!

- ఖర్గేకు రిజైన్ లెటర్ పంపిన ఠాగూర్
- టీ కాంగ్రెస్ నేతల మధ్య సయోధ్య కుదర్చడంలో ఠాగూర్ విఫలమయ్యారన్న ఆరోపణలు
- టీపీసీసీ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయిన
- మాణికం ఠాగూర్
- గోవా ఇన్‌చార్జ్‌గా మాణికం ఠాగూర్



-మిగతా2లో



# రెవెన్యూ ఫిర్యాదులను పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

హైదరాబాద్(శుభ తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జిల్లాల్లో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులు, జీవో 58,59,76పై త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సోమేశ్ కుమార్ ఆదేశించారు.

-మిగతా2లో

# సాగు ప్రగతి గర్వకారణం

- రాష్ట్ర వ్యవసాయ వృద్ధిరేటు 10%
- జాతీయస్థాయిలో 3 శాతమే
- పక్క రాష్ట్రాలకు తెలంగాణ బియ్యం
- కేసీఆర్ కృషితోనే ఇదంతా సాధ్యం
- వ్యవసాయాధికారుల సంఘం డైరీ ఆవిష్కరణలో మంత్రి హరీశ్‌రావు
- ఎకరానికి రూ.10 లక్షల ఆదాయం రావాలి
- వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి




హైదరాబాద్(శుభతెలంగాణ): ఎనిమిదేం డ్లలో వ్యవసా యరంగం సాధించిన ప్రగతి తెలంగాణ కు గర్వకారణమని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో వ్యవసాయ వృద్ధి రేటు 3 శాతమే ఉంటే.. తెలంగాణ వ్యవసాయ వృద్ధి రేటు 10% ఉన్నదని చెప్పారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ వెల్లడించిందని గుర్తుచేశారు. నాడు ఆకలిచావులు, ఆత్మహత్యలు, అంబలి కేంద్రాలతో కునారిల్లిన తెలంగాణ.. నేడు పొరుగు రాష్ట్రాలకు బియ్యం

-మిగతా2లో

# సోనియాగాంధీకి అస్వస్థత..

## గంగారామ్ ఆసుపత్రికి తరలింపు

- శ్వాస సంబంధ ఇబ్బందులతో బాధపడుతున్న సోనియా
- మొన్నటి నుంచి బాగోలేని ఆరోగ్యం
- త్వరగా కోలుకోవాలన్న సిద్ధరామయ్య



హైదరాబాద్(శుభతెలంగాణ): కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఆమె ను ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సోనియా కూతురు ప్రియాంకా గాంధీ ఆమెతో పాటు ఆసుపత్రికి వెళ్లారు. అయితే సాధారణ వైద్య పరీక్షల

-మిగతా2లో



# సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ భేటీ

హైదరాబాద్(శుభ తెలంగాణ): భారత రాష్ట్ర సమితి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన తోట చంద్రశేఖర్ బుధవారం ప్రగతి భవన్‌లో ఆ పార్టీ అధినేత సీఎం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ పటిష్టతతో పాటు తదితర అంశాలపై

-మిగతా2లో



# తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మాణిక్‌రావ్ ఠాక్రే

- టీపీసీసీ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయిన గంటల్లోనే గోవా ఇన్‌చార్జ్‌గా నియామకం
- ఆదేశాలు జారీ చేసిన పార్టీ అధిష్టానం
- మాణికం ఠాగూర్.. మాణిక్‌రావు ఠాక్రేలను అటూఇటు మార్చిన ఏఐసీసీ

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మాణికం ఠాగూర్ టీపీసీసీ వాట్సాప్ గ్రూప్ నుంచి తప్పుకోవడంతో రేగిన కలకలం విషయంలో స్పష్టత వచ్చింది. బాధ్యతల నుంచి ఆయనను రిలీవ్ చేసిన పార్టీ అధిష్ఠానం.. ఆయనకు గోవా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించింది. అలాగే, తెలంగాణకు ఆయన స్థానంలో మాణిక్‌రావు ఠాక్రేను నియమించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ అకస్మాత్తు నిర్ణయానికి గల కారణం తెలియకపోయినా మాణికంపై ఠాగూర్‌పై సీనియర్ నేతల్లో ఉన్న వ్యతిరేకతే ఇందుకు కారణమని చెబుతున్నారు. తెలంగాణలో జూనియర్, సీనియర్ నేతల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించలేకపోయారన్న అపప్రథను మాణికం ఠాగూర్ మూటకట్టుకున్నారు. అంతేకాదు, తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య భేదాభిప్రాయాలు పెరిగి సమస్య జటిలంగా మారడానికి కూడా ఆయనే కారణమన్న ఆరోపణలున్నాయి. అలాగే, ఆయన తీసుకునే నిర్ణయాలన్నీ ఏకపక్షంగా ఉంటున్నాయని, టీపీసీసీకి అనుకూలంగా తీసుకుంటున్నారని

-మిగతా2లో

# యాసంగిలో చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి



హైదరాబాద్(శుభ తెలంగాణ): :యాసంగిలో చివరి ఆయక ట్టు వరకు నీరు అందించాలని మంత్రి గంగుల కమలా కర్ అన్నారు. ఇరిగేషన్ అధికా రులు, కాంట్రాక్టర్లతో మంత్రి రివ్యూ నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.. నీరు అవసరం ఉన్నచోట ఓటిలను ఏర్పాటు చేసి నీటిని తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మానకొండూర్, చొప్పదండి , హుస్నాబాద్ నియోజకవర్గాలలో ఎక్కడ కూడా నీటి

-మిగతా2లో

# విద్యుత్ ఉద్యోగులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలె



హైదరాబాద్(శుభ తెలంగాణ): వ్యవసాయానికి 24 గంటల నాణ్య మైన ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుం దని మం త్రి జగదీష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని చీకట్లోకి నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. 2001లో కేసీఆర్ ఉద్యమం చెయ్య కపోతే ప్రస్తుతం 24 గంటల కరెంట్ వచ్చేదికాదన్నారు. గుజరాత్‌లో వి ద్యుత్ సంక్షోభం వచ్చిందన్నారు.

-మిగతా2లో

# మోడీ, కేసీఆర్ వైఫల్యాలపై ఛార్జ్ షీట్ వేద్దాం



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశ సరిహద్దులు ఆక్రమ ణలకు గురవుతున్నా ప్రధాని నరేంద్రమోడీ స్పందించడం లేదని టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. చైనా ఆక్రమణలను ప్రధాని పట్టించుకోవడం లేదన్నారు. దేశాన్ని కులం, మతం ఆధారం గా విడగొడుతున్నారని ఆరోపించారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ కు కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రధానిగా అవకాశం వచ్చినా సోనియాగాంధీ తీసుకోలేదని, దేశానికి మంచి నాయకత్వం అందించారని చెప్పారు. యూపీఏ హయాంలోనే పేదలకు ఉపయోగపడే చాలా పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. ఎముకలు కొరికే చలిని

-మిగతా2లో

# సీబీఐకి విచారణపై హైకోర్టులో సర్కార్ అప్పీల్



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఫాంహౌస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లింది. సిట్ దర్యాప్తు సాగించాలని డివిజన్ బెంచ్‌లో పిటిషన్ దాఖలు చేసింది. సీబీఐకీ కేసు బదిలీ నిలిపివేయాలని ఆ పిటీషన్ లో కోరింది. ప్రభుత్వ అప్పీల్ పిటిషన్‌ను సీజే ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

### సింగిల్ బెంచ్ ఆర్డర్ కాపీలో ఏముంది ?

ఫాంహౌస్ కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇటీవలె తీర్పునిచ్చింది. ఆ తీర్పు కాపీ ప్రకారం.. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం ముమ్మాటికి తప్పేనని జడ్జి అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రికి సాక్ష్యాలు ఎవరు ఇచ్చారో చెప్పడంలో సిట్ విఫలమైందని వ్యాఖ్యానించారు. దర్యాప్తు సమాచారం సీఎంకు చేరవేతపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇన్వెస్టిగేషన్ అధికారుల దగ్గర ఉండాల్సిన ఆధారాలన్నీ మీడియాకి ప్రజల వద్దకు వెళ్లిపోయాయని పేర్కొన్నారు. దర్యాప్తు సమాచారాన్ని మీడియా తో సహా ఎవరికీ చెప్పకూడదన్నారు. దర్యాప్తు ప్రారంభ దశలోనే కీలక ఆధారాలు

-మిగతా2లో

# సోనియాగాంధీకి అస్వస్థత..

-మొదటి పేజీ తరువాయి

నిమిత్తమే ఆమె ఆసుపత్రికి వెళ్లారని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత చెప్పారు. మరోవైపు 76 ఏళ్ల సోనియాగాంధీ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో బాధప డుతున్నారని పీటీఐ మీడియా సంస్థ వెల్లడిం చింది. నిన్నటి నుంచి ఆమె ఆరో గ్యం బాగోలేదని తెలిపింది. ఇంకో వైపు నిన్న సాయంత్రం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఉత్తరప్రదేశ్ లోకి ప్రవేశిం చింది. తమ తల్లికి ఆరోగ్యం బాగోలేదనే విషయం తెలిసిన వెంటనే రాహుల్, ప్రియాంక ఢిల్లీకి వచ్చారు. సోనియా అనారోగ్యంపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ... ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సోనియా అనారోగ్యంపాలయ్యారనే వార్తను వినడం బాధాకరమని చెప్పారు.

# తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మాణిక్‌రావ్ ఠాక్రే

సీనియర్లు గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మాణికం ఠాగూర్ టీపీసీసీ వాట్సాప్ గ్రూపు నుంచి తప్పుకోవడం, ఆ వెంటనే ఆయనను గోవా ఇన్‌చార్జ్‌గా నియమించడం చకచకా జరిగిపోయాయి.

# మోడీ, కేసీఆర్ వైఫల్యాలపై ఛార్జ్ షీట్ వేద్దాం

-మొదటి పేజీ తరువాయి

లెక్కచేయకుండా రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' చేస్తున్నారని చెప్పారు. దేశంలో విచ్ఛిన్నకర శక్తులకు భయపడకుండా ప్రాణాలకు తెగించి యాత్ర చేస్తున్నారని అన్నారు. ప్రతి గడపను తట్టి రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ ప్రతిష్టను పెంచేలా సందేశాన్ని తీసుకెళ్ళాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉందన్నారు. ధరణితో లక్షలాది మంది రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఓటరు లిస్టులో కాంగ్రెస్ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తే వాటిని తిరిగి చేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ఛార్జిషీట్ విడుదల చేసి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. నిపుణుల సూచనలతో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. 2003లో ఎలాంటి విపత్కర పరిస్థితులను ప్రజలు ఎదుర్కొన్నారో 2023లో కూడా అలాంటి పరిస్థితులే రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. అందరం కలిసికట్టుగా కష్టపడితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ కోవిడ్ టీకా వేయించుకోవాలి

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రజని**



**కోదాడ, :** కోదాడ ప్రభుత్వాసుపత్రిలో కోవిడ్ టీకాకు సంబంధించి మొదటి డోసు, రెండవ డోసు, బూస్టర్ డోసు అవసరమైన వారు కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సద్వినియోగం చేసుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నెమ్మాది రజిని తెలిపారు. కోవిడ్ టీకా రెండవ మోతాదు తీసుకొని 26 వారములు లేదా ఆరు నెలలు పూర్తి అయిన వారు గతంలో రెండు మోతాదులు తీసుకున్న వారు కూడా వేసుకోవలెనని కోదాడ ప్రభుత్వాసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ నెమ్మాది రజిని తెలిపారు. 60 సంవత్సరాలు నిండిన అందరూ లబ్ధిదారులు, 18 నుంచి 59 సంవత్సరాలు నిండిన అందరూ లబ్ధిదారులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు లలో సేవలందిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ వారు, అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయాలు , ఫ్రంట్ లైన్ వర్కర్లైన పోలీసు రెవెన్యూ మున్సిపల్ పంచాయతీరాజ్ అధికారులు మరియు సిబ్బంది , 15 నుంచి 17 సంవత్సరాల వయసు గల పిల్లలు అనగా 01/01/2005 నుండి 31/12/2007 వరకు పుట్టిన కోవిడ్ వ్యాక్సినేషన్ కు అర్హులని తెలిపారు. కరోనా వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రతి ఒక్కరూ టీకా వేసుకోవడం మరిచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సురేంద్ర, ఆరోగ్య పర్యవేక్షకురాలు కేజియా, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దిగివచ్చిన సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం



**కోదాడ, :** బెస్ట్ అవైలబుల్ స్కీములో ఒకటవ, ఐదో తరగతిలో సీట్లు పొందిన దళిత విద్యార్థులకు జరిగిన అన్యాయంపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా ఒకటవ తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు 10వ తరగతి వరకు (డే స్కాలర్) 5 వ తరగతిలో అడ్మిషన్ పొందిన వారికి ఉచిత హాస్టల్ వసతితో పదో తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తామని సైదయ్య కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యంతో చర్చించిన ఫలితంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సాగు ప్రగతి గర్వకారణం

-మొదటి పేజీ తరువాయి

సరఫరా చేసే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమైందని స్పష్టంచేశారు.
బుధవారం అబిడ్స్‌లోని రెడ్డి హాస్టల్‌లో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రూపొందించిన వ్యవసాయ డైరీ, క్యాలెండర్‌ను వ్యవసాయశాఖ మం త్రి నిరంజన్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలతో వ్యవసా య ఉత్పత్తులు పెరిగాయని, వరి ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని వివరించారు. వ్యవసాయశాఖలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తామని, ఉద్యోగ సంఘాలు పట్టుదలకు పోకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదోన్నతులకు సిద్ధమై వస్తే.. వారంలో ఆ ప్రక్రియను పూర్తిచేసే బాధ్యత తమదేనని స్పష్టం చేశారు.

**యువతను వ్యవసాయం వైపు ఆకర్షించాలి: నిరంజన్‌రెడ్డి**

ఉన్నత చదువులు చదివిన యువతను వ్యవసాయం వైపు ఆకర్షించేందుకు వ్యవసాయశాఖ అధికారులు కృషిచేయాలని సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించాలని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని కోరారు. బీటెక్ చదివిన యువత తమ ఉద్యోగాలను వదిలేసి, వ్యవసాయం వైపు వస్తుండటం మంచి పరిణామమని అన్నారు. ఎకరా పొలంలో రూ.10 లక్షల దిగుబడి సాధిస్తామన్న ధీమా, ఆత్మవిశ్వాసం యువతలో కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా 800 కోట్లు దాటిపోతున్న నేపథ్యంలో ఆహార కొరత రాకుండా భూ సంరక్షణ, భూసారం పెంపుపై వ్యవసాయాధికా రులు దృష్టిసారించాలని సూచించారు.
రాష్ట్రంలో ఐదెకరాలలోపు ఉన్న రైతులు 92.5% ఉన్నారని, వీరంతా సమీకృత వ్యవసాయాన్ని చేపట్టేలా వ్యవసాయాధికారులు కృషిచేయాలని సూచించారు. వ్యవసాయశాఖ ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతన క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం, తెలంగాణ రిటైర్డ్ వ్యవసాయ అధికారుల సంఘం ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి మంత్రులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బీ కృపాకర్‌రెడ్డి, అధ్యక్షురాలు కే అనూరాధ, ప్రధాన కార్యదర్శి జీ కృపాకర్‌రెడ్డి, కోశాధికారి విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**సంపూర్ణంగా మారిన సాగు స్వరూపం**

రాష్ట్రంలో ఎనిమిదేండ్లలో వ్యవసాయరంగ స్వరూపం సంపూర్ణంగా మారిపోయిందని హరీశ్‌రావు వివరించారు. ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నుల నుంచి 2.49 కోట్ల టన్నులకు పెరిగిందని గుర్తుచేశారు. దిగుబడి పెరిగిన తెలంగాణ ధాన్యం కొనాలని అడిగితే.. క్యా చమత్కార్ కరే అంటూ కేంద్రమంత్రి పీయూష్‌గోయల్ ఎద్దేవా చేశారని.. అది చమత్కారం కాదు కేసీఆర్ కృషి అని హరీశ్‌రావు స్పష్టంచేశారు. గతంలో వ్యవసాయం దండుగ అన్న వ్యక్తి కూడా ఇప్పుడు ఇంకా ఏదో చేయాలని అంటున్నాడని చురకలేశారు. అర్ధరాత్రి కరెంటుతో రైతుల ఉసురుపోసుకున్న పార్టీ కూడా వ్యవసాయం గురించి మాట్లాడుతున్నదని ఎద్దేవా చేశారు. నల్లచట్టాలతో రైతుల ఉసురు పోసుకున్న పార్టీ తెలంగాణ రైతులు వ్యవసాయ కల్లాలు నిర్మించుకుంటే ఆ పైసలు వెనక్కి ఇవ్వాలని అడుగుతున్నదని మండిపడ్డారు. బోరుబావులకు మీటర్లు పెట్టడం లేదని కేంద్రం రూ.30 వేల కోట్లను రాష్ట్రానికి రాకుండా నిలిపివేసిందని తెలిపారు. ఎఫ్ఆర్‌బీఎం నుంచి రూ.15 వేల కోట్లు కోత పెట్టిందని వివరించారు. కార్పొరేట్ల అప్పులు తప్ప కర్షకుల అప్పులను కేంద్రం ఎందుకు మాఫీచేయడం లేదని ప్రశ్నించారు. రైతుల పట్ల, వ్యవసాయం పట్ల బీఆర్ఎస్ చిత్తశుద్ధిని ప్రశ్నించే అర్హత ఎవరికీ లేదని స్పష్టంచేశారు.

## టీ కాంగ్రెస్ చిన్‌చార్జ్ పదవికి

# మాణికం ఠాగూర్ రాజీనామా!

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. రేవంత్ రెడ్డి అధ్యక్షుడయ్యాక సీనియర్లకు, జూనియర్లకు ఏమాత్రం పొసగడం లేదు. దీంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలం సంతరించుకోలేకపోతోంది. అంతర్గత విభేదాలు ఆ పార్టీని రోజురోజుకు మరింత బలహీనపరుస్తున్న వేళ తాజాగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణికం ఠాగూర్‌కు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన తన పదవికి రాజీనామా చేశారని, టీపీసీసీ వాట్సాప్ గ్రూపు నుంచి ఆయన బయటకు వచ్చేశారన్న ప్రచారం మొదలైంది. ఈ ప్రచారంపై మాణికం ఠాగూర్ స్పందించారు. టీ కాంగ్రెస్ నేతల వాట్సాప్ గ్రూప్ నుంచి తప్పుకున్న మాట వాస్తవమేనని చెప్పారు. అయితే, గ్రూపు నుంచి ఎందుకు ఎగ్జిట్ అయిందీ కారణం మాత్రం చెప్పలేదు. ఏఐసీసీ వాట్సాప్ గ్రూపులో మాత్రం మాణికం ఠాగూర్ కొనసాగుతున్నట్టు ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు తెలిపారు. కాగా, మాణికం ఠాగూర్ విషయంలో చాలా ఆరోపణలు ఉన్నాయి. నేతల మధ్య సయోధ్య కుదర్చడంలో ఆయన విఫలమయ్యారని, సమస్య పెద్దదిగా మారడానికి ఆయనే కారణమన్న ఆరోపణలున్నాయి. దీనికి తోడు ఆయన తీసుకునే నిర్ణయాలన్నీ పీసీసీకి అనుకూలంగా ఏకపక్షంగా ఉంటాయని సీనియర్లు ఆరోపిస్తున్నారు. దీంతో గత కొంతకాలంగా మనస్తాపంతో ఉన్న ఠాగూర్ టీపీసీసీ వాట్సాప్ గ్రూపు నుంచి బయటకు వచ్చారని చెబుతున్నారు. మరోవైపు, మాణికం ఠాగూరే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారని, ఆయన కనుక రాజీనామా చేసి ఉంటే ఏఐసీసీ నుంచి సమాచారం వస్తుందని ఏఐసీసీ కార్యదర్శి బోసురాజు తెలిపారు.

# సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ భేటీ

-మొదటి పేజీ తరువాయి

చర్చించారు. తనను ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా నియమించినందుకు మరోసారి సీఎం కేసీఆర్‌కు తోట చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఏపీ నేత చింతల పార్థసారథి తదితరులున్నారు.

ఖఅఱఎశ్రీం.ఱఅ

ఏపీకి చెందిన మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, మాజీ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారథి.. ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఈ నెల 2వ తేదీన భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు టీజే ప్రకాశ్(అనంతపురం), తాడివాక రమేశ్ నాయుడు(కాపునాడు, జాతీయ అధ్యక్షుడు), గిద్దల శ్రీనివాస్ నాయుడు(కాపునాడు, ప్రధాన కార్యదర్శి), రామారావు(ఏపీ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు) కూడా బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# యాసంగిలో చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలి

-మొదటి పేజీ తరువాయి

ఎద్దడి సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు చెప్పారు. అసంపూర్తిగా ఉన్న కెనాల్, ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి చెరువులు, కుంటలు నింపాలని తెలిపారు. పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిచే గుత్తేదారులపై కఠనంగా వ్యవహరించాలని గంగుల ఆదేశించారు. ఈ రివ్యూ జరుగుతుండగానే మంత్రి తండ్రి గంగుల మల్లయ్య మరణవార్త తెలియడంతో ఆయన అక్కడినుంచి వెళ్లిపోయారు.

**రాష్ట్రంలో ఆయిల్ కు మంచి డిమాండ్ ఉంది**

రాష్ట్రంలో ఆయిల్ కు మంచి డిమాండ్ ఉన్నందున అయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగుల ముఖ్య అతిధిగా హాజరయ్యారు. 95 వేల కోట్ల రూపాయల ఆయిల్ ను మనం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని మంత్రి చెప్పారు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం కంటే మనమే సాగుచేసుకుంటే మంచిదన్నారు. వరిపంట కన్నా... 60-, 70 శాతం లాభం ఆయిల్ ఫామ్ లో వస్తుందని గంగుల తెలిపారు. ఈ పంటపై అవగాహన పెంచుకోవాలని రైతులకు మంత్రి సూచించారు.

# సీబీఐకి విచారణపై హైకోర్టులో సర్కార్ అప్పీల్

-మొదటి పేజీ తరువాయి

బహిర్గతమయ్యాయని కామెంట్ చేశారు. సిట్ చేసిన ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా కనిపించలేదని తెలిపారు. దర్యాప్తు ఆధారాలను బహిర్గతం చేయడం వల్ల విచారణ సక్రమంగా జరగదన్నారు. ఆర్టికల్ 20, 21 ప్రకారం న్యాయమైన విచారణతో పాటు దర్యాప్తు కూడా సరైన రీతిలో జరగాలని నిందితులు కోరవచ్చని చెప్పారు. ఇక ఈ కేసుకు సంబంధించి బీజేపీ పిటిషన్ మెయింటైనబుల్ కాకపోవటంతో డిస్మిస్ అయింది. నిందితులు దాఖలు చేసిన రిట్ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. జీవో 63 ద్వారా ఏర్పాటుచేసిన సిట్ ను రద్దు చేసింది. ఎఫ్ ఐ ఆర్ 455/2022 ను సీబీఐకి బదిలీ చేసి.. సిట్ చేసిన దర్యాప్తును రద్దు చేసింది.

# విద్యుత్ ఉద్యోగులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలె

-మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్పష్టమైన గళాన్ని వినిపించింది కేసీఆర్ ఒక్కడేనని చెప్పారు. హన్మకొండలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన క్యాలెండర్ ను మంత్రి ఎర్రబెల్లితో కలిసి ఆయన ఆవిష్కరించారు. దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేటీకరిస్తున్నారని చెప్పారు. కార్మికుల జీవితాల్లో వెలుగు నింపిన వ్యక్తి సీఎం కేసీఆర్.. విద్యుత్ ఉద్యోగులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# రెవెన్యూ ఫిర్యాదులను పరిష్కరించండి

-మొదటి పేజీ తరువాయి

బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి సీఎస్ పలు అంశాలపై జిల్లాల వారీగా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు స్థలాల కేటాయింపులు, పల్లె ప్రకృతి వనాల్లో మొక్కల సంరక్షణకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

# కాంగ్రెస్ ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

-మొదటి పేజీ తరువాయి

ఆ పార్టీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ధర్నాకు అనుమతిలేదంటూ రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అయితే పోలీసుల తీరుపై రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఇంటికి వచ్చి అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా తాను తిరగొద్దా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ధర్నా చౌక్ కు పోతున్నానని ఎవరు చెప్పారన్న రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని నిలదీశారు.

# సన్నిధానంలో శివలింగానికి పాలాభిషేకం

**కోదాడ, :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో గల గాలి రమేష్ బ్రదర్స్ సన్నిధానంలో మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుడు గాలి శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడి భజన, శివ లింగానికి పాలాభిషేకం ఎంతో ఘనంగా నిర్వహించారు. సుమారు 500 మంది అయ్యప్ప స్వాములు ,శివ స్వాములు, భవాని స్వాములు పాల్గొన్నారు. పూజ అనంతరం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారాం సింగ్ ,సూర్య రెడ్డి, రంగారావు ,పట్టా నాగరాజు, కందిబండ మోహన్ రావు, లింగయ్య, పుల్లయ్య, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

-మొదటి పేజీ తరువాయి

ఆ పార్టీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ధర్నాకు అనుమతిలేదంటూ రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అయితే పోలీసుల తీరుపై రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఇంటికి వచ్చి అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో కూడా తాను తిరగొద్దా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ధర్నా చౌక్ కు పోతున్నానని ఎవరు చెప్పారన్న రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని నిలదీశారు.

# మహనీయుల త్యాగాలను ఎన్నటికీ మరువవద్దు...జస్టిస్ చంద్రకుమార్



- సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని జాతీయ టీచర్స్ దినంగా ప్రకటించాలి -జస్టిస్ చంద్రకుమార్
- సావిత్రిబాయి పూలే ఆశించిన విద్యా విద్యార్థులకు అందడం లేదు...బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు పోలె విష్ణు

**(చింతపల్లి/శుభ తెలంగాణ/జనవరి 4)**బహుజన సైన్యం ఆధ్వర్యంలో భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పోలె జయంతి సభను జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కుర్మేడు నందు బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు పోలె విష్ణు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సభకు ముఖ్యఅతిథిగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ హాజరై మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు, మహిళలకు మహాత్మా జ్యోతిరావ్ పూలే సతీమణి సావిత్రి బాయి పూలే విద్యకోసం అనేక సమస్యలను ఎదురుకొని, మహిళలకు విద్యను అందించి అక్షర జ్ఞానం అందించి చీకట్లను తొలగించారని, సతీ సహగమనాన్ని నిర్మలించిండములో, వితంతు విహాహాలు జరిపించి, పాఠశాలలను ఏర్పరచి విద్యను అందించిన ఘనత పూలే దంపతులకు చెందుతుందని, కనుక సావిత్రి బాయి ఆశయాలను మనమంతా నెరవేర్చాలని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు విద్యా ద్వారానే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, భారత రాజ్యాంగం ద్వారానే మనకు స్వేచ్ఛ, హక్కులు లభిస్తాయని, కనుక పేదరికములో ఉన్నా విద్యార్థులే అత్యు న్నత శిఖరాలకు ఎదిగి దేశానికి దిశా నిర్దేశం చేస్తారని, మనం మహనీయుల త్యాగాలను మరువద్దని, మన చరిత్రను మనమే నిర్మించుకోవాలని అమ్మ నాన్నల ఆశయాలను నెరవేర్చాలని,ప్రభుత్వం సావిత్రిభాయి పూలే జన్మదినాన్ని జాతీయ టీచర్స్ డే దినంగా ప్రకటించాలని చెబుతూ,ఇంతటి గొప్ప సభను ఏర్పాటు చేసిన బహుజన సైన్యం సభ్యులకు అభినందలు తెలియజేశారు. పోలె విష్ణు మాట్లాడుతూ సావిత్రిబాయి కలలు కన్నా విద్యా అందడం లేదని తెలిపారు.అనంతరం సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై చింతపల్లి మండల వ్యాప్తంగా అందరు విద్యార్థులు పాల్గొని విజయం సాధించిన 200 మంది విద్యార్థులకు బహుమతులను బహుజన సైన్యం అందజేసినది.ఈ కార్యక్రమంలో చింతపల్లి మోడల్ హైస్కూల్,కాలేజ్, వింజమూర్, ఘడియ గౌరారం, కుర్మేడు, తీదేడు, మాతృశ్రీ హైస్కూల్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సంఘం సభ్యులు గౌరవించారు. ఈ కార్యక్రమములో కుర్మేడు ఎం.పి.టి.సి కుంభం శ్వేత,అండేకర్ అశోక్,బహుజన సైన్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు దున్న బాలకృష్ణ,వారాల ఆంజనేయులు యాదవ్, కోశాధికారి దర్శనం యాదగిరి, సహాయ కార్యదర్శి ఎర్ర వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యనమల విష్ణు,ఆర్గనైజేషన్ కార్యదర్శులు కుర్మేటి సైదులు, కుర్మేటి తరుణ్, చంద్రశేఖర్, కడారి రమేష్ యాదవ్, నితిన్ భూష్పాక యాదగిరి, న్యాయవాదులు ఎం. లక్ష్మారెడ్డి, వెంకటనారయణ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# భూ కబ్జాదారులు పై చర్యలు లేవి..





- కబ్జాల మయం లో ప్రభుత్వ భూములు...
- అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమ నిర్మాణాలు..
- రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న కబ్జాదారులు..

**(దమ్మాయిగూడ/శుభ తెలంగాణ/జనవరి 4)**మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో ప్రభుత్వ భూములను కబ్జాదారులు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేస్తూ కోట్లు దండుకుంటున్నారు అని దీనిపై మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు కు ఫిర్యాదు అందిన నామమాత్రపు చర్యలు మాత్రమే తీసుకుంటున్నారని ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన ప్రభుత్వ భూములను కబ్జాదారులు కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అని.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకునే నాధుడే లేడని వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లాలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 74 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి కబ్జా రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపట్టి అమాయకమైన ప్రజలకు విక్రయిస్తున్నారు మున్సిపల్ అధికారులు గాని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు గాని రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.ఇక్కడ జీవిస్తున్నవారు పేద నిరుపేద కుటుంబాలు,అధికారులు దృష్టి సారించి,సర్వే నిర్వహించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నారు.అలాగే ఇక్కడ ఒక ప్రభుత్వ ఆసుపత్రి కూడా ఏర్పాటు చేసి పేదలకు ఉపయోగపడేలా చేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## సత్వరమే స్పందించి సమస్యను పరిష్కరించిన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి...



**మేడ్చల్ జిల్లా నాగారం/శుభ తెలంగాణ/జనవరి 4)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డు హనుమాన్ నగర్ కాలనీ పెద్దలు ఎలక్ట్రిసిటీ సమస్య గురించి మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి కి తెలియజేసిన మరుసటి రోజే సంబంధిత అధికారులను పిలిపించి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ తీసుకొని వెనువెంటనే తన సొంత నిధులు 70 వేలతో పనులు ప్రారంభించి వారం రోజుల లోపే వారి సమస్యను పరిష్కరించడం జరిగింది. అంతేకాకుండా వాళ్ళు కోరుకున్న సమయంలో కాలనీలోని ఖాళీగా ఉన్న ప్లాట్ లలో పిచ్చి మొక్కలను తొలగించి కాలనీ మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి చేస్తానని కాలనీవాసులకు తెలియజేయడం జరిగినది. సమస్య ఎక్కడ ఉన్నా వెంటనే పరిష్కరిస్తున్నటువంటి మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి వార్డు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగిల్ల బాల్ రెడ్డి ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు...

**(మీర్పేట్ హెచ్ బీ కాలని/శుభ తెలంగాణ/జనవరి 4)**మీర్పేట్ హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ మాజీ సంక్షేమ సంఘ అధ్యక్షులు,ఆర్టీసి స్టేట్ సెక్రటరీ నాగిల్ల బాల్ రెడ్డి అనారోగ్యంతో ఉన్న విషయం తెలిసి బాల్ రెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని పరామర్శించారు .



# బీఎస్పీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జుబేర్ ఏకగ్రీవ ఎన్నిక.


## వెల్లడించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దు రావణ్.......

**(సంగారెడ్డి/శుభ తెలంగాణ/జనవరి 4)**సంగారెడ్డి జిల్లా పరిధిలోని జహీరాబాద్ నియోజకవర్గంలో జహీరాబాద్ పట్టణంలోని బహుజన్ సమాజ్ పార్టీ ఆఫీసులో మంగళవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ అబ్రార్ హుస్సేన్, మౌలానా షఫీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దు రావణ్ హాజరయ్యారు.ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ కో కన్వీనర్ గా బీఎస్పీ పార్టీ నాయకులు జుబేర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ లు అందరూ కలిసి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.బడుగు బలహీనవర్గాల యొక్క అభివృద్ధి బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.కులమతాలకు అతీతంగా బి ఎస్ పి పార్టీలో పనిచేయడం వల్ల బహుజన రాజ్యం రావడం ఖాయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా



ఇన్చార్జ్ పి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు డి ప్రేమ్ కుమార్, జిల్లా మైనారిటీ కన్వీనర్ అబూబక్కర్, అసెంబ్లీ ఇంచార్జ్ షేక్ ఇక్బాల్, అసెంబ్లీ అధ్యక్షులు అలెగ్జాండర్, ఉపాధ్యక్షులు ఎండి వహీద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పద్మారావు,కోహిర్ మండల్ అధ్యక్షులు మునువార్ పటేల్, సీనియర్ నాయకులు ఎండీ అఫ్జల్,పెంటయ్య,అడ్డు, సమద్,సమిద్, యాబ, కాజా,వినోద్ నాయక్ శ్రీశైలం, యాదగిరి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా గోకికారి నవీన్ కుమార్...



**(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 4)**గ్రేటర్ హైదరాబాదులోని కాప్రా డివిజన్ కు చెందిన గోకికారి నవీన్ కుమార్ తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గా ఎన్నికయ్యారు. వారికి నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు బాలు యాదవ్ అలాగే అనుబంధ సంస్థల అధ్యక్షులు యాదయ్య యాదవ్, ప్రేమ్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి మంజుల,రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ మహిళా సవితా రెడ్డి. ఈ కార్యక్రమంలో విశ్వనాథం, నాగేష్, రామలింగారెడ్డి,రాజు గౌడ్ తదితరులు పాల్గొని హైదరాబాద్ అధ్యక్షులుగా ఎన్నికైన నవీన్ కుమార్ కు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జడ్పీ ఫ్లోర్ లీడర్

గుండ్రపల్లి గ్రామంలోని ఇటీవల టిఆర్ఎస్ నాయకులు యాదవ కుల పెద్ద ఊదరి స్వామి తండ్రి ఊదరి ఐలయ్య (90) మృతి చెందారు. అలాగే గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మెరుగు రజిత కుమారస్వామి తండ్రిఅయిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు వీరస్వామి (60) ఇటీవలే మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు ఎడ్ల కుమారస్వామి తల్లి అయిన ఈశ్వరమ్మ (65) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సప్న సుదర్శన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, గుండ్రపల్లి గ్రామ సర్పంచ్ బొంపల్లి రాజేశ్వరరావు, నెక్కొండ ఉపసర్పంచ్ వీరభద్రం టిఆర్ఎస్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి,కొమ్ము రమేష్ యాదవ్, సూరం రాజిరెడ్డి, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొణిజేటి బిక్షపతి అంజద్ ఖాన్, కరీం,రాజేందర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు







## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



నూతన సంవత్సరం పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి ప్రావీణ్య, జనగామ జిల్లా కలెక్టరు శివ లింగయ్య, పాలకుర్తి, దేవరుప్పుల, వర్ధన్నపేట, కోడకండ్ల రాయపర్తి పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి తదితర అధికారులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు గారికి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గం.జిల్లా అధ్యక్షులు. అనుబంధ సంఘ అధ్యక్షులు..టీపీసీసీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ శిబిరం లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి. సిఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు నందికంటి శ్రీధర్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి.

# గురువులు దైవంతో సమానం





- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలి.
- ఏనుగు దయానంద్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం.

నేటి విద్యార్థులను జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.బుధవారం బాల్కొండ మండల కేంద్రం లోని పాండురంగ ఫంక్షన్ హాల్ లో ప్రముఖ వ్యాపారవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి ఉమ్మడి జిల్లాలోని 11 ఉత్తమ పాఠశాలలకు అందించిన స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.సమాజంలో దైవం, తల్లిదండ్రుల తరువాత స్థానంలో ఉపాధ్యాయులదేనని అన్నారు. ఉపాధ్యాయులు నేటి విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలల స్థాయి నుంచే క్రీడలు అలవాటు చేయాలన్నారు.జిల్లాలోని పాఠశాలల్లో ఏనుగు దయానంద రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఏనుగు దయానంద రెడ్డి తన వియ్యంకుడు కావడం, రిటైర్డ్ పిడి ఇంద్రారెడ్డి తన మామ కావడం, వారిద్దరి మధ్య ఈరోజు ఈ కార్యక్రమంలో వారిద్దరి మధ్య పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. తన సంపాదనలో పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల క్షేమం కోసం ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. దయానంద్ రెడ్డి లా ఇలా అందరూ ముందుకు వస్తే పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరంజాతీయస్థాయిలో రాణించిన క్రీడాకారులను సన్మానించారు.

ఓ విద్యార్థి బాగుపడ్డా, చెడిపోయిన గురువుదే బాధ్యత
– ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి.

ఓ విద్యార్థి బాగుపడ్డా, చెడిపోయిన గురువు దే బాధ్యత అని ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి అన్నారు. ఉన్నత స్థాయికి ఎదిగి గురువులకు నిజమైన గురుదక్షిణ అందించాలన్నారు. సమాజంలో కష్టపడి సంపాదించుకోవడం నేర్చుకోవాలని ఆయనఅన్నారు. అడ్డదారుల సంపాదించిన డబ్బు ఏదో రూపంలో తెలియకుండానే పోతుందన్నారు. ఉపాధ్యాయులు కష్టపడి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు రెడ్డిని, రిటైర్డ్ పిడి ఇంద్రారెడ్డిని శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్,మండల విద్యాధికారి రాజేశ్వర్, తాహసిల్దార్ వినోద్, ఎంపీడీవో సంతోష కుమార్, సర్పంచ్ సునీత, వైస్ ఎంపీపీ శ్రీకాంత్,ఉప సర్పంచ్ షేక్ వాహబ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సాగర్ యాదవ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పిఈటిలు, పీడీ లు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## టిపిఎల్ ఫైనల్ మ్యాచ్ లో విన్నర్ వెంకటియ్య తండా టీం




మండలంలో జరిగినటువంటి టేకులపల్లి ప్రీమియర్ లీగ్ మ్యాచ్ విజేతగా వెంకటియ్య తండా టీం కప్పుకునేందుకుంది హోరాహోరీగా జరిగిన మ్యాచ్లో మంగ్యా తండా టీం రన్నర్ ఆఫ్ గా నిలిచింది మ్యాచ్ లో సూపర్ ఆడి విజేతలుగా నిలిచారు మొదట బ్యాటింగ్ చేసిన మంగ్య తండా టీం పది ఓవర్లు గాను 63 పరుగులు చేసింది తర్వాత బ్యాటింగ్ చేసిన వెంకటా తండా టీం మ్యాచ్ డ్రా చేసుకుంది తర్వాత సూపర్ ఓవర్ లో విజేతగా నిలిచింది మండల ప్రజలు వివిధ పార్టీల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని కప్పుని అందించారు

## ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన శ్రీ నలంద విద్యార్థులు




ఇటీవల జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ (ఐఎన్టిఎస్ఓ) పరీక్షలో పట్టణంలోని శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు మరోసారి సత్తా చాటి దుందుభి మ్రోగించారని పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ తెలిపారు.బుధవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలో 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 38 మంది విద్యార్థులు 2వ లెవల్ కు ఎంపిక అయ్యారని తెలిపారు. ఇటువంటి పరీక్షలు ఈ పాఠశాల స్థాయి నుండి రాయడం ద్వారా వారి యొక్క ప్రతిభాను వెలిక్కి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ఫలితాలు సంస్థ యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణం అని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నలంద పాఠశాల డివిజన్ జనరల్ మేనేజర్ చేతన్, రీజనల్ ఇన్చార్జి రాంకీ,జోనల్ అకాడమీ కో ఆర్డినేటర్ మహేష్, అకాడమీ డీన్ యాకన్న, ప్రైమరీ ఇన్చార్జి అశ్విని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం నిరంతర విద్యుత్ తో విరాజిల్లుతుంది




హనుమకొండ విష్ణుప్రియ గార్డెన్లో జరిగిన తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ 1104 యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణలో రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు లతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్ సంస్థకు తన కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆయన నెమరు వేసుకున్నారు.తన తండ్రి రంగయ్య విద్యుత్ సంస్థకు ఎంత ప్రాధాన్యత ఇచ్చేవారో పలు సన్నివేశాల ద్వారా వివరించారు..తనకు కూడా విద్యుత్ సంస్థపై ఎనలేని ప్రేమ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,సి.ఎం.డి,హెచ్.ఆర్.డి,యూనియన్ అధ్యక్షులు వెంకటేశం,ప్రధాన కార్యదర్శి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం వచ్చాక కరెంటు గోస తీరింది

- బట్టలు ఆరేసుకునే పరిస్థితి మారింది
- కరెంటు ఉద్యోగుల సమస్యలన్నీ సీఎం దృష్టిలో ఉన్నాయి... తప్పకుండా పరిష్కారం అవుతాయి
- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పవర్ మెన్ డైరీ - 2023 ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తెలంగాణ రాష్ట్రం రాకముందు అనేక కరెంటు గోసలు ఉండేవని... తీగల మీద బట్టలు ఆరేసుకునే పరిస్థితి సీఎం కేసీఆర్ గారు వచ్చాక మారిందని, దేశంలో 24 గంటల ఉచిత కరెంట్ తెలంగాణలో తప్ప ఎక్కడా లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అన్నారు.

- నేడు హనుమకొండ, విష్ణు ప్రియ గార్డెన్స్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పవర్ మెన్ డైరీ - 2023 ఆవిష్కరణలో
- విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు, చీఫ్ విప్ వినయ్ భాస్కర్ పాల్గొన్నారు.

**ఈ సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి మాటలు..**

- నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
- 40 ఏళ్లు రాజకీయంలో ఉన్నాను. 7సార్లు గెలిచాను.
- గతంలో అధికారంలో ఉన్నపుడు ఎపుడూ మోటార్లు, స్టార్టర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలి పోయేవి.
- ఎన్నో గోసలు ఉండేవి.
- కానీ తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో మొత్తం మారింది.
- కరెంట్ తీగలు మీద బట్టలు ఈరోజు ఆంధ్రలో ఆరేసుకుంటున్నారు. తెలంగాణలో కాదు.
- మన దగ్గర ఉన్నంత కరెంట్, పవర్ దేశంలో ఎక్కడా లేదు.
- మన దగ్గర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు బాగా కష్ట పడుతున్నారు.
- సీఎం కేసీఆర్ గారు ఇచ్చిన ప్రణాళిక అమలు చేస్తున్నారు.
- 24 గంటల కరెంట్ ఇస్తున్నారు.
- ఈరోజు గ్రామాల్లో కూడా 24 గంటలు కరెంట్ ఉంటుంది.
- కొంతమంది కావాలని విమర్శిస్తున్నారు. అలాంటి వారికి మీరు జవాబు చెప్పాలి.
- సీఎం కేసీఆర్ గారు మనసున్న మారాజు.
- ఇంకా ఏ సమస్య ఉన్నా సీఎం గారికి తీసుకోడం.
- మన ముఖ్యమంత్రిని మనం కాపాడుకోవాలి.
- కేసిఆర్ గారు నా బోందిలో ప్రాణం ఉన్నంత వరకు ప్రైవేట్ చేయను అన్నారు.
- రైతులు ఢిల్లీలో ధర్నా చేయడం వల్ల కేంద్రం రైతు వ్యతిరేక విధానాలు వెనక్కి తీసుకుంది.
- ఆరోజు హైదరాబాద్, వరంగల్ లో కరెంట్ లేక ఇండస్ట్రీ లు మూత పడ్డాయి. కానీ నేడు కరెంట్ పుష్కలంగా ఉండడంతో మన దగ్గర అనేక కంపెనీలు వస్తున్నాయి. ఉద్యోగాలు వస్తున్నాయి.
- కాబట్టి మనం కేసిఆర్ గారిని కాపాడుకోవాలి.
- మీ సమస్యలన్నీ సీఎం గారి దృష్టిలో ఉన్నాయి. వాటిని మేము కూడా సార్ దృష్టికి తీసుకెళ్తాము.

సమావేశంలో కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ , యూనియన్ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, ఎస్.పి. డి.సి.ఎల్ సీఎండి రఘుమా రెడ్డి, ఎన్.పి. డి.సి.ఎల్ సీఎండీ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## టైర్ పెలి అదుపుతప్పి కాలువ లోకి దూసుకెళ్లిన అశోక్ లై ల్యాండ్.

- మహారాష్ట్ర నుండి ఖమ్మం తల్వాడ వైపు వెళ్తున్న వాహనం.
- 23 మంది కూలీలు.
- 19 మందికి స్వల్ప గాయాలు.
- అందరిని ఏరియా ఆసుపత్రికి తరలింపు.




అబ్బ జిల్లా గూడూరు మండలం బస్టాండ్ ఎదురుగా వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం టైర్ పేలి అదుపుతప్పి కలువలోకి వెళ్ళిపోయింది. ఆ వాహనంలో ఉన్న 23 మంది కూలీలు మహారాష్ట్ర నుండి తల్లాడ మండలం అర్జునుడు లో కూలీలుగా పరిచయడానికి వెళు తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది.గ్రామస్థులు వెను వెంటనే అందులో ప్రయాణిస్తున్న కూలీలను గ్రామస్తులు వెంటనే అంబులెన్స్ సహాయంతో గూడూరు టౌన్ లో ఉన్న పి ఎస్ సి కి తరలించడం జరిగింది.వెను వెంటనే వైద్యులు ప్రధమ చికిత్స చేసి వైద్య పరీక్షలు నిమిత్తం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించడం జరిగింది.

## కిసాన్ నగర్ గ్రామంలో భారీ చోరీ



నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో బుధవారం భారీ చోరీ జరిగింది. కిసాన్ నగర్ గ్రామంలో నివసిస్తూన్న పడకండి దశరథం ఉదయం 10:30 గంటలకి తన ఇంటికి తాళం వేసి పనిమీద నిర్మల్ కి వెళ్లి తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపు తాళాలు పగులగొట్టబడి ఉందిని, ఇంట్లో గల బీరువాలో గల సుమారు 11.4 తూలాల బంగారు ఆభరణాలు మరియు 1,25,000/ నగదు కనబడలేదు అని ఎవరో గుర్తు తెలియని దొంగలు సొత్తును దొంగిలిచారని బాల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దశరథం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు బాల్కొండ ఎస్సై కే.గోపి తెలిపారు.

## బిబాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీమతి బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్

- నవభారత్ యాజమాన్యంతో బాబురావు మృతి పట్ల చర్చిస్తున్న ఎమ్మెల్యేలు



టేకులపల్లి :మండల కేంద్రంలోని సులానగర్ గ్రామానికి చెందిన దామల్ల బాబురావు పాల్వంచ లోని నవభారత్ కంపెనీ లో పని చేస్తు ప్రమాదవశాత్తు మృతి చెందిన దామల్ల బాబురావు కుటుంబం సభ్యులు నిన్నటి రాత్రి నవభారత్ గేట్ ముందు ధర్నా చేయగా వారికి పోలీసులు నచ్చచెప్పి మార్చురీకి తరలించడం జరిగినదివిషయాన్ని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హరిప్రియ హరి సింగ్ నాయక్ దృష్టికి తీసుకొని రాగా, ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ ఈరోజు ఉదయం ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ ప్రత్యేక చొరవ తీసుకుని కొత్తగూడెం శాసన సభ్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా, ఇద్దరు ఎమ్మెల్యేలు పాల్వంచలో బాధిత కుటుంబాన్ని మరియ నవభారత్ కంపెనీ యాజమాన్యాన్ని పిలిచి మాట్లాడి బాదిత కుటుంబానికి న్యాయము చేశారునష్టపరిహారం కింద......

బి17 లక్షలు (ఇన్సూరెన్స్ తో కలిపి), మృతుని భార్య కు నెలకి పెన్షన్ 9000 తో పాటు పాపకు నవభారత స్కూల్లో ఉచిత విద్య అందించుటకు నవ భారత్ యాజమాన్యం ఒప్పుకున్నారు..

## నూతన రేషన్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బానోత్.శంకర్ నాయక్.



గూడూరు మండలంలోని లైన్ తండ గ్రామంలో నూతన రేషన్ షాప్ ను ఎమ్మెల్యే బానోత్. శంకర్ నాయక్ ప్రారంభించారు.ఊరికి ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న ఏకైక ఎమ్మెల్యే మా బానోతు.శంకర్ నాయక్ మాత్రమే అని ప్రజలు ఆనందం తో కొనియాడారు.అంతేకాకుండా ప్రతి పనిలో గాని పథకాలలో కూడా బీఆర్ఎస్ మాత్రమే ప్రజలకు కావలసిన పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు.లైన్ తండ లో పొడు సమస్య ఉందని అసమస్యను కూడా అతి తొందరలో తీరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి కాసిం, మాజీ ఎంపిటిసి ఐలబోయిన సమ్మక్క, మండల అధ్యక్షులు వెంకటకృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు కటార్ సింగ్, ఎంపీటీసీ 2 నూకల రాధికా సురేందర్, మండల కో ఆప్షన్ ఎండి. రహీం, పొనుగోడు ఎంపిటిసి నల్లమాస.వెంకన్న, అధ్యక్షులు చీధురి. వెంకన్న టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్ ఎస్సీ సెల్ మండలఆధ్యక్షులు బోడ ఎల్లయ్య, సంయుక్త కార్యదర్శి పేసరి.శివ,ఓగ్గుల. విజయ్, బేజ్జం.రమేష్, యాదగిరి,ప్రవీణ్, మధు, యాకయ్య, సూరయ్య, సునీల్, తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com